## పల్లుగట్టలో న్యాయ విజ్ఞాన సదస్సు



సదస్సులో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి తదితరులు

చేవెళ్ల రూరల్, సెప్టెంబర్ 30 : మండల పరిధిలోని పల్లుగట్ట గ్రామంలో శనివారం మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి హాజరై ప్రజలకు న్యాయ సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో చేవెళ్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడు యాదిరెడ్డి, జనరల్ సెక్రటరీ చంద్రశేఖర్, న్యాయవాదులు గీత, వనజాక్షి, రవీందర్, వెంకటేశ్ పాల్గొన్నారు.

## 5న మంత్రి కేటీఆర్ కొత్తూరుకు రాక


ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు
ఆహ్వానాన్ని అందజేస్తున్న మున్సిపల్ కమిషనర్, నాయకులు

కొత్తూరు, సెప్టెంబర్ 30: ఈ నెల 5న మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ కొత్తూరు మున్సిపాలిటీకి రానున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పాప్రస్ పోర్టు వద్ద నూతనంగా నిర్మించిన మున్సిపల్ కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు. మంత్రి కేటీఆర్‌తో పాటు మంత్రిలు సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మున్సిపల్ కార్యాలయం ప్రారంభంలో పాల్గొంటారు. నూతనంగా ఏర్పాటు చేసిన కొత్తూరు మున్సిపాలిటీకి సకల హంగులతో మున్సిపాలిటీకి నూతన భవనాన్ని నిర్మిస్తామని మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారు. ఈ మేరకు రూ.3.5 కోట్లతో 2.5 ఎకరాల స్థలంలో సకల హంగులతో నూతన భవనాన్ని నిర్మించారు.

**ఎమ్మెల్యేకు ఆహ్వానం అందజేత**

మున్సిపల్ కార్యాలయ ప్రారంభ కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను మున్సిపల్ కమిషనర్ వీరేందర్, మున్సిపాలిటీ నాయకులు ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు శనివారం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దేవేందర్‌యాదవ్, మున్సిపల్ కమిషనర్ వీరేందర్, ఎంపీటీసీ రాజేందర్‌గౌడ్, బ్యాగరి యాదయ్య, జనార్దనాచారి పాల్గొన్నారు.

## భవన నిర్మాణ పనులు పరిశీలన

కడ్తాల్, సెప్టెంబర్ 30 : మండల పరిధిలోని ఏక్వాయిపల్లి, మర్రిపల్లి గ్రామాల్లో జడ్పీటీసీ దశరథ్‌నాయక్ స్థానిక నాయకులతో కలిసి శనివారం పర్యటించారు. ఏక్వాయిపల్లి గ్రామంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సహకరంతో నిర్మిస్తున్న గౌడ సంఘం భవనాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ మండలాన్ని అన్ని విధాల అభివృద్ధికి చేసేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం మర్రిపల్లి గ్రామంలో మృతి చెందిన పోలేమోని పాపమ్మ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. బాధిత కుటుంబానికి రాధాకృష్ణ మెమోరియల్ ట్రస్టు నుంచి రూ.5 వేలు అందజేశారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు వీరయ్య, సర్పంచ్ భాగ్యమ్మ, ఉప సర్పంచ్ నర్సింహ, నాయకులు కృష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి, చంద్రయ్య, యాదయ్య, కృష్ణయ్య, రాములు, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**PLOT FOR SALE**

★మేడ్చల్ కల్లకల్, కండ్లకోయ IT పార్క్ దగ్గర 28 ఎ. HMDA/ RERA అప్రూవ్డ్, గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో 183- 300 చ॥గ॥ల ప్లాట్స్, గ॥ 19,999/- బ్యాంక్ లోన్. ఫోన్: 7799881102 / 03.
NT-1932-All

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో॥ + వ॥ + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640468899, 9640258899.
NT-310339

**WANTED REPORTERS**

★Wanted Reporters in Each Mandal all the Districts (Minimum 3 Months Experience Required), immediate appointment @ SWATHI NEWS, Secunderabad. Ph: 7997733373
NT-318380-All

# ప్రజలకు కాంగ్రెస్ ఒరగబెట్టిందేమీలేదు

- మాయమాటల కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు
- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 30 : దేశాన్ని, రాష్ట్రాన్ని 50 ఏండ్ల పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు ఒరగబెట్టిందేమీలేదని, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ శ్రేణులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రాంతం అన్ని రంగాల్లో వెనుకబడిందని గుర్తుచేశారు. నిధులు లేక అభివృద్ధి కుంటుపడి విద్యుత్, తాగు నీటి వంటి కనీస సౌకర్యాలకు కూడా ప్రజలు దూరమయ్యారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఓట్లు అడగాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేశామని అన్నారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో కాంగ్రెస్ మాయమాటలతో ప్రజలను మభ్య పెడుతుందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజా సంక్షేమాన్ని ఆ పార్టీ విస్మరించిందని విమర్శించారు. ముఖ్యమంత్రి ఎవరు అవుతారో తెలియని కాంగ్రెస్ పార్టీ ప్రజలకు హామీలు ఇవ్వటం విడ్డూరంగా ఉందన్నారు. గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షుడు సత్తు వెంకటరమణారెడ్డి మాట్లాడతూ... రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. సమావేశంలో డీసీసీబీ వైస్ చైర్మన్ సత్తయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జక్క రాంరెడ్డి, చక్రవర్తిగౌడ్, కల్లెం ప్రభాకర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు రమేశ్‌గౌడ్, బుగ్గరాములు, కిషన్‌గౌడ్, మున్సిపాలిటీ అధ్యక్షులు కొప్పు జంగయ్య, అల్వాల వెంకట్‌రెడ్డి, సిద్దంకి కృష్ణారెడ్డి, అమరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్యను పెంచాలి


మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ జయలక్ష్మి

షాద్‌నగర్‌టౌన్, సెప్టెంబర్ 30 : ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని షాద్‌నగర్ డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ జయలక్ష్మి అన్నారు. పట్టణంలోని డిప్యూటీ డీఎంహెచ్‌వో కార్యాలయంలో శనివారం డివిజన్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు, డీఈవోలు, ఎంఎల్‌హెచ్‌పీ వైద్యాధికారులు, ఏఎన్ఎంలకు గత నెలకు సంబంధించి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గర్భిణుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేయాలని, రిజిస్ట్రేషన్ చేసిన వెంటనే టీటీ వ్యాక్సినేషన్ ఇవ్వడంతో పాటు నెలకు సరిపడా ఐరన్, ఫోలిక్ మాత్రలను తప్పకుండా ఇవ్వాలన్నారు. ప్రభుత్వ దవాఖానలో అందిస్తున్న వైద్య సేవల గురించి గర్భవతులకు వివరించాలని, ప్రభుత్వ దవాఖానలోనే ప్రసవించేలా అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో షుగర్, బీపీ వ్యాధిగ్రస్తులను గుర్తించి మందులను పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు, డీఈవోలు, ఎంఎల్‌హెచ్‌పీ వైద్యాధికారులు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## సమన్వయంతో మరింత అభివృద్ధి చేసుకోవాలి



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ నర్మద

మంచాల, సెప్టెంబర్ 30 : గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా పనిచేసి గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని ఎంపీపీ జాటోతు నర్మద అన్నారు. శనివారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా వివిధ గ్రామాల సమస్యలను సర్పంచ్‌లు సభలో ప్రస్తావించారు. సంబంధిత శాఖల అధికారులు ప్రశ్నలకు సమాధానం చెప్పారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తుందన్నారు. అభివృద్ధి పనుల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు బాగున్నాయని పలువురు ప్రతిపక్ష పార్టీల సర్పంచ్‌లు ప్రశంసించారు.సమావేశంలో జడ్పీటీసీ నిత్య, వైస్ ఎంపీపీ రాజేశ్వరి, ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ కేవీవీ ప్రజాద్‌రావు, సీడీపీవో శాంతిశ్రీ, డీఈ అబ్బాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 30 : మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎంపీపీ కృపేశ్ అన్నారు. మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో 73 మంది మైనార్టీలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతి మాట్లాడుతూ.. కుట్టుమిషన్లు పొందిన మహిళలు వాటిని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవింద్రసాగర్, కౌన్సిలర్లు సుల్తాన్, యాచారం సుజాత, బర్తాకి జగన్, శంకరయ్య, నీలం శ్వేత, బానుబాబు, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు అల్వాల వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కుట్టు మిషన్లు అందజేస్తున్న
ఎంపీపీ కృపేశ్, చైర్‌పర్సన్ స్రవంతి తదితరులు

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

తుర్కయాంజాల్, సెప్టెంబర్ 30 : ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ అన్నారు. ఇండియన్ స్వచ్ఛతా లీగ్ 2.0లో భాగంగా శనివారం మున్సిపాలిటీ పరిధిలోని బస్తీ దవాఖాన, పలు కాలనీల్లో శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు స్వచ్ఛతలో భాగస్వాములవ్వాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మంగమ్మ, బీఆర్ఎస్ మున్సిపాలిటీ ఉపాధ్యక్షుడు ఆర్ల కృష్ణ, అబ్దుల్లాపూర్‌మెట్టు సీహెచ్‌వో వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం


ఆర్థికసాయం అందజేస్తున్న శ్రీనివాస్ యాదవ్, జైపాల్‌రెడ్డి

మాడ్గుల, సెప్టెంబర్ 30 : మండల పరిధిలోని నర్సంపల్లి గ్రామానికి చెందిన కడారి యాదయ్య యాదవ్ శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో హనుమాన్ నాయక్, లాలయ్యగౌడ్, రాంరెడ్డి, కలకొండ మల్లేశ్ యాదవ్, అల్లాజీ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

ఇబ్రహీంపట్నంరూరల్, సెప్టెంబర్ 30 : ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల శుభ్రత తప్పనిసరిగా పాటించాలని కౌన్సిలర్ నల్లబోలు మమత అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో శనివారం స్వచ్ఛతాలీగ్-2 కార్యక్రమంలో భాగంగా శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. దోమలు, ఈగల నివారణ కోసం జాగ్రత్తలు పాటించినప్పుడే వ్యాధులను దూరం చేసుకోవచ్చునన్నారు. కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ జంగయ్య, బీఆర్ఎస్ నాయకులు గోపి, తిరుమల్, లక్ష్మణ్, రవి, నాగేశ్, నర్సింహ తదితరులున్నారు.

## వినాయక నిమజ్జనంలో అపశృతి

కేశంపేట, సెప్టెంబర్ 30 : దత్తాయపల్లిలో శుక్రవారం రాత్రి జరిగిన గణేశ్ నిమజ్జనంలో ఒకరు మృతి చెందారు. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని గొల్లవాని చెరువులో నిమజ్జనం చేస్తుండగా బొర్ర రమేశ్(20) ప్రమాదవశాత్తు నీటిలో పడిపోయాడు. అతడికి ఈత రాకపోవడంతో నీటిలో మునిగి చనిపోయాడు. అక్కడే ఉన్న మరి కొందరు రమేశ్‌ను కాపాడేందుకు ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. గ్రామస్తులు చెరువు వద్దకు చేరుకుని మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడి సోదరుడు బొర్ర నవీన్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ వరప్రసాద్ తెలిపారు.